శ్రీరామ　　శ్రీ వేదమాత్రే నమః　　జయ జయ శంకర



# శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్(ర)

## రజతోత్సవములు (2001-2025)

జగద్గురువులు, శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు
పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు

**శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు,**
**శ్రీశ్రీశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వార్ల దివ్యానుగ్రహములతో**

తిరుమల తిరుపతి దేవస్థానము & తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ సౌజన్యములతోను

# 25వ శ్రీ తెలంగాణ వేద విద్వన్మహాసభలు



## సభాస్థలం

శ్రీ స్కందగిరి
సుబ్రహ్మణ్య స్వామి
దేవాలయం,
పద్మారావునగర్,
సికింద్రాబాద్

## సభా ప్రారంభం

08-10-2025
ప. 08.00 నుండి

## ముగింపు సభ

12-10-2025
ప. 02.00 నుండి

జ్ఞానానన్దఘనా యస్య మూర్తి ర్వాచశ్చ భావనాః ।
శ్రీశ్రీ జనార్దనానన్ద సరస్వతి యతిం నుమః ॥

తెలంగాణ ప్రాంత వేద శాస్త్ర విద్వాంసులు, వేద విద్యార్థులు, వేదవిద్యాభిమానులందరకును

**శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్ రజతోత్సవ ఆహ్వాన సంఘం**


ఇ.నెం.1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 500060.
9490513438, 9849011009, 9704706667


స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి సనాతన ధర్మ ట్రస్ట్
వారల సాదర ఆహ్వానము

వేద శ్శివ శ్శివో వేదః వేదాధ్యాయీ సదాశివః । వేదమే శివుడు (శుభకరుడైన భగవంతుడు). శివుడే వేదము.
తస్మాత్సర్వప్రయత్నేన వేద మేవ సదాభ్యసేత్ ॥ అందువల్ల సర్వవిధ ప్రయత్నములజేసి వేదమునే సర్వదా అభ్యసించాలి.
కుక్షౌ తిష్ఠతి యస్యాన్నం వేదాభ్యాసేన జీర్యతే । ఎవని కడుపులోని అన్నం వేదాభ్యాసంతో జీర్ణమవుతుందో అతను,
కులం తారయతే తేషాం దశపూర్వం దశాపరమ్ ॥ అతనిపైన 10 తరాలవారు, క్రింద 10 తరాలవారు కూడా తరిస్తారు.

## ఆస్తిక మహాశయులకు విజ్ఞప్తి.

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్ తరపున మీ అందరకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

జగద్గురువులు, కాంచీ కామకోటి పీఠ పరమాచార్యులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీచరణులకు అత్యంత ప్రీతిపాత్రులైన శిష్యులుగా, అలాగే, శ్రీ కాంచీ కామకోటి పీఠ వేదభాష్య ముఖ్య పరీక్షాధికారులుగా, అనేక వేద సంస్థలు ప్రారంభించుటకు సూత్రధారులుగా, వేదవిద్యాభివృద్ధికి నిరంతరం నిరుపమానమైన సేవలు చేసిన మహనీయులు ప.ప. శ్రీ శ్రీ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి వారు (పూర్వాశ్రమములో "సాంగస్వాధ్యాయ భాస్కర" బ్రహ్మ శ్రీ కుప్పా లక్ష్మావధాని గారు).

ఇట్టి, శ్రీ స్వామివారి దివ్యాశీఃప్రేరణానుగ్రహములతో – వారి ఆశయసిద్ధికై – 2001 సం॥లో ప్రారంభమైన శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్ విజయవంతముగా 24 వసంతములు పూర్తి చేసుకుని ఈ సంవత్సరము 25వ వసంతములోనికి అడుగుపెట్టి రజతోత్సవములను నిర్వహించుకునే స్థాయికి చేరుకుంది.

తెలంగాణా రాష్ట్రములో సాంప్రదాయిక వేదవిద్యావ్యాప్తికై శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్ట్ (రి) వారు గత 24 సం॥లుగా ప్రతి సంవత్సరము శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలను జరుపుచుండుట, వేద విద్యార్థులకు 4 వేదములలోని 8 శాఖలలో పరీక్షలు నిర్వహించడం, వేద పండితులచే వేదస్వస్తి ఇత్యాదుల ద్వారా, ఈ రాష్ట్రములో వేదవిద్య ఉత్తరోత్తరాభివృద్ధి నందుచుండుట అందరకు తెలిసినదే.

కాగా, జగద్గురువులు శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు, శ్రీశ్రీశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వార్ల
ఆశీఃపూర్వక ఆదేశము మేరకు

ధర్మపురి శ్రీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు,
పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ శ్రీ విద్యా శంకర భారతీ స్వామి వారు,
శ్రీగురు మదనానంద సరస్వతీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు,
శ్రీమదుభయ వేదాన్తాచార్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి
వార్ల దివ్యానుగ్రహములతోను...

శ్రీ ఆది శంకర భగవత్పూజ్యపాద వత్సరం 2534
స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వయుజ కృష్ణ విదియ బుధవారం నుండి ఆశ్వయుజ కృష్ణ షష్ఠి ఆదివారం
తేది 08-10-2025 నుండి 12-10-2025 వరకు
సికిందరాబాదులోని పద్మారావునగరులో గల స్కందగిరి సుబ్రహ్మణ్య స్వామి క్షేత్రములో

## రజతోత్సవ వేడుకలు

మహనీయులగు జగద్గురువుల దివ్య సన్నిధానమున చిరస్మరణీయముగా నిర్వహించి, భగవంతుని వాగ్రూపమైన ఆ వేదపురుషుని సంపూర్ణ ఆవిష్కారము అందరికీ దృశ్యమానం కావలెననే శుభసంకల్పముతో -

- 25 వ శ్రీ తెలంగాణా వేదవిద్వన్మహాసభలు
- చతుర్వేదములలోని 8 శాఖలలో పరీక్షలు
- చతుర్వేద పండితులచే వేద పారాయణములు, వేదస్వస్తి
- వేదభాష్య పండితులచే విద్యారణ్య వేదభాష్య సభ
- చతుశ్శాస్త్ర పండితులచే శాస్త్ర సభ
- శ్రీ పరమాచార్య గురు పాదుకా పూజ
- శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర బృంద పారాయణ
- శ్రీ లలితా సహస్ర నామ స్తోత్ర బృంద పారాయణ
- సంపూర్ణ సుందరకాండ పారాయణ
- సాంప్రదాయ పీఠాధిపతుల ఆశీరనుగ్రహభాషణములు
- ప్రముఖ విద్వాంసులచే ధార్మిక ప్రసంగములు
- స్థానిక ఆహితాగ్నులకు, వేద విద్వాంసులకు సన్మానములు
- భావి వేద పండితులకు ( విద్యార్థులకు ) ప్రోత్సాహకపు సత్కారములు
- ఉత్తీర్ణులైన విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు
- వేదవాఙ్మయ వ్యాసములతోకూడిన రజతోత్సవ విశేషసంచిక (సావనీర్) ఆవిష్కరణ
- ప్రతిరోజు త్రిసహస్రాధిక వేదబ్రాహ్మణ ( భోజన ) సమారాధన
- లోకకల్యాణార్థం సంపూర్ణ సామవేద హవనము

పై కార్యక్రమములు వైదిక విధానములో, సశాస్త్రీయముగా నిర్వహించుటకు తగు ఏర్పాటు జరుగుచున్నది.

కాగా, శ్రీచరణుల ఆదేశం మేరకు, శ్రీ స్కందగిరి దేవాలయ కార్యవర్గం వారు కూడా ఈ వేదమాతృ సేవలో భాగముగా ఈ 5 రోజులపాటు చక్కటి ఆతిథ్య సౌజన్యముతో విశేష సేవను అందించుచున్నారు. అలాగే, ఐమాతా దేవాలయ కమిటీ వారు కూడా వసతి సహకారమును అందించుచున్నారు. అలాగే, తెలంగాణా రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ తరపున దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు, కమీషనరు గారు, అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ 25వ శ్రీ తెలంగాణా వేదవిద్వన్మహా సభల రజతోత్సవ నిర్వహణకు కొంత ఆర్థికముగా తమ సహకారములను అందిస్తున్నారు. కాగా, తిరుమల తిరుపతి దేవస్థానము వారు కూడా పండితుల సంభావన నిమిత్తము కొంత ఆర్థిక సహాయమును చేయుచున్నారు.

అలాగే, రాష్ట్ర IT శాఖామాత్యులు గౌ॥శ్రీ దుద్దిళ్ళ శ్రీధరబాబు గారు కూడా మా ఈ కార్యక్రమములకు మొదటి నుండి అండగా నిలబడి ప్రోత్సహిస్తున్నారు. వీరందరకు కూడా మా ట్రస్టు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ రజతోత్సవ కార్యక్రమములకు మన రాష్ట్ర ప్రథమపౌరులు మాననీయ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు (*Governer of Telangana*) కూడా విచ్చేయుచున్నందున వారికి మా ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు.

ఈ 5 రోజుల వేదసభలలో చతుర్వేద పరీక్షలకు సుమారు **600** మంది వేదవిద్యార్థులు, సుమారు **300** మంది వేదపండితులు, సాంప్రదాయిక యతీశ్వరులు, సుమారు **100** మంది విశిష్ట అతిథులు, అలాగే సుమారు **3000** మంది భక్తులు కూడా పాల్గొనెదరు.

అలాగే, ఈ సంవత్సరము రజతోత్సవములను పురస్కరించుకొని, వైదిక విద్యా తపోరూపమైన ఈ వేదధర్మాన్ని కాపాడుతూ, ఆ వేదపురుషుని ప్రతిరూపాలుగా ఉంటూ, ఈ ట్రస్టు నిర్వహించు వేదసభలలో జయపత్రికలను సాధించిన క్రమ - ఘన వేదపండితులకు వదాన్యుల సహకారముతో రజతపాత్రలను బహూకరించవలెనని సంకల్పము.

కాగా, పరీక్షాధికారులు, వేదపండితులు, వేదవిద్యార్థులు, విశిష్ట అతిథుల సత్కారముల నిమిత్తం, సామవేద హవన నిమిత్తం, ఈ 5 రోజులలో వీరితో పాటు పాల్గొను భక్తులందరకు చేయవలసిన భోజన ప్రసాద నిమిత్తం అన్నియూ కలిపి సుమారు **80** లక్షల రూపాయల వ్యయము కాగలదని అంచనా.

కాగా, "శ్రియా దేయం" "వేదవిదే ఖలు దత్తం దత్తం" "దానే సర్వం ప్రతిష్ఠితం, తస్మాద్దానం పరమం వదన్తి" అని వేదమే ఉద్ఘోషించినట్లు, వేదాభిమాన వదాన్యులందరూ "దాన మేకం కలౌ యుగే" "సంఘే శక్తి ర్కలీయసీ" ఇత్యాది వైదిక స్ఫూర్తులతో ధన - వస్తు రూపములలో ఇతోధికంగా సహకరించి, ఈ తపస్సును పోషించి, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వేదవేద్యుడగు ఆ స్కందగిరి సుబ్రహ్మణ్య స్వామి వారి పరిపూర్ణ ఆశీస్సులను కూడా పొందవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

తెలంగాణా రాష్ట్రములో ఈ వేదసభలు బలపడి భవిష్యత్తులో వేదవిద్యార్థుల సంఖ్య మరింత పెరిగి, సాంప్రదాయక వేదాధ్యయనము పెంపొంది, తద్వారా, ఈ ప్రాంతము వేదసీమ గా పూర్వ వైభవమును సంతరించు కొనుటకు ఈ సభలు పునాదిరాయి వంటివి. మన లక్ష్యము ప్రతి జిల్లాలోను కనీసము **100** మంది వేద పండితులు తయారగుట. ఇందు నిమిత్తము ప్రతి జిల్లాకు కనీసము ఒక వేదపాఠశాల ఏర్పాటు చేయుట, ప్రతి జిల్లాలోను వేదసభ నిర్వహించుట.

ఈ సభలిట్లు ఉత్తరోత్తరాభివృద్ధిగ విజయవంతములగుటకు కారణభూతులగు వేదవేద్యుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారు (తి.తి.దే.), శ్రీ కాంచీ, శ్రీ శృంగేరీ, శ్రీ హంపి, శ్రీ పుష్పగిరి, శ్రీ అహోబిల, మంత్రాలయ, అవధూత దత్త పీఠ, శ్రీ మదనానంద సరస్వతీ, ధర్మపురి శ్రీపీఠ, శ్రీ శైవపీఠ, శ్రీమదుభయ వేదాన్తాచార్య, శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమ, వెదురుపాక పీఠాధిపతులు మున్నగు గురువర్యులు అందరకును సాష్టాంగ వందనములు.

అట్లే, అనునిత్యము సర్వవిధముల ప్రోత్సాహమందించుచు ముందుకు నడుపుచున్న బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురుజీ గారు, శ్రీ కే.వి.రమణాచారిగారు (ప్రభుత్వ మాజీ సలహాదారులు) మున్నగు ప్రముఖులెందరో అందరకు పేరుపేరునా వందనములు. అలాగే గత **24** సం॥ లుగా ఈ సభలకు ఎంతో సహృదయతతో ముందుకు వచ్చి ఆతిథ్యమిచ్చి, ఈ సంస్థను బాగా ప్రోత్సహించిన, ఆయా ఊర్లలోని వైదిక సంస్థలు, వైదికాభిమానులు, దాతలు మున్నగు వారందరకు కూడా పేరుపేరునా కృతజ్ఞతాపూర్వక వందనములు తెలియచేసుకొనుచున్నాము.

అలాగే, నిరపేక్షముగా జరుగుచున్న ఈ వేదమాత సేవలో ఈ ప్రాంత వేదవిద్వాంసులు, విద్యార్థులు, వేదాభిమానులు, ఆస్తిక మహాశయులు ఈ సభలలో స్వయముగా విశేష సంఖ్యలో పాల్గొని, ఈ తపస్సును పోషించి, ఆ వేదమాత పరిపూర్ణ ఆశీస్సులను పొందవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ఈ పవిత్రమైన వేదవిద్వన్మహా సభలకు మీ ఆగమనం కేవల గౌరవమే కాకుండా, ఇటు వేదవిద్యార్థులకు - అటు ఆధ్యాత్మిక మిత్రులందరకు మంచి ప్రేరణను కూడా కలిగిస్తుంది కావున, మీ శుభాగమనమును మనసారా కోరుకుంటూ .....



తూములూరి శాయినాథ శర్మ, ఛైర్మన్
పసుమర్తి బ్రహ్మానంద శర్మ, ప్రధాన కార్యదర్శి
శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్

L.V. సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు
చింతపల్లి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి
రజతోత్సవ ఆహ్వాన సంఘం

## ఆశ్వయుజ బహుళ విదియ బుధవారం 08-10-2025

ప 08:00 ల 09:00 : గణపతి పూజ, గోపూజ, పుణ్యాహ వాచనము
(శ్రీ L.V. సుబ్రహ్మణ్యం గారు దంపతులు, శ్రీ కృష్ణన్ రాజా మణి గారు దంపతులు,
శ్రీ మాడుగుల శశిభూషణ సోమయాజులు గారు దంపతులు,
డా॥ శ్రీ నారుమంచి అనంతకృష్ణ గారు దంపతులచే)

ప 09:00 ల : సామవేద హవన ప్రారంభము, ఋత్విగ్వరణము, మంటపారాధన, అగ్నిప్రతిష్ఠ

హవన నిర్వహణ : "మహామహోపాధ్యాయ" బ్రహ్మ శ్రీ వైద్యనాథ గణేశన్ శ్రౌతి గారు
మరియు వారి శిష్య బృందం

దివ్య సన్నిధానం : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

మ 12:00 ల 02:00 : భోజన విరామము

సా 04:30 ల 06:00 : శ్రీ పరమాచార్య గురుపాదుకా పూజ, మహాస్వామి సేవా సమితి వారి సహకారములతో

సా 06:00 ల 07:30 : **గురువందనం - వేదసభా ప్రారంభము - సార్వజనిక సభ**

జ్యోతి ప్రజ్వలన : రజతోత్సవ ఆహ్వాన సంఘ సభ్యులు

వేదస్వస్తి : శ్రీ వేదవ్యాస పాఠశాల అధ్యాపక, విద్యార్థి బృందం

అనుగ్రహ భాషణము : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

సభాధ్యక్షులు : శ్రీ జే.వి.రావు గారు, ప్రసిద్ధ హైకోర్టు న్యాయవాది

సభా పరిచయం : శ్రీ తూములూరి శ్రీ శాయినాథ శర్మ గారు, ఛైర్మన్, S.J.S.S.S.TRUST

సభా నిర్వహణ : ప్రొఫెసర్ శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు, వేద సేవకులు

ముఖ్య అతిథి : శ్రీ ప్రభుదత్త మహారాజ్ గారు, శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం

విశిష్ట అతిథులు : "అద్వైతసిద్ధి రత్నాకర" "శాస్త్రనిధి" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు
శ్రీ గట్టు నారాయణ గురూజి గారు,
"జ్ఞానకులపతి" శ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు

గౌరవ అతిథులు : శ్రీ తూములూరి మధుసూదన రావు గారు, విశ్రాంత డైరెక్టరు - ఎస్.బి.హెచ్.
శ్రీ మరుమాముల వేంకట రమణ శర్మ గారు, దర్శనమ్ పత్రిక

ఆత్మీయ అతిథులు : శ్రీ చింతా నారాయణ శర్మ గారు, వేదపోషకులు
శ్రీ చావలి శాయి గారు, కంచి కామకోటి పీఠ ప్రతినిధి
శ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ గారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త

రా 07:30 ల 08:30 : కీ.శే. బ్రహ్మశ్రీ కుప్పా సుబ్రహ్మణ్య శాస్త్రి గారి సంస్మరణ సభ

ఆవిష్కార గ్రంథము : శ్రీ భగవన్నామామృత రసోదయం

సంస్కృత రచయిత : శ్రీశ్రీశ్రీ బోధేంద్ర సరస్వతీ స్వామి వారు, కాంచీ కామకోటి పీఠ పూర్వాచార్యులు

ఆంధ్రానువాదం : (కీ.శే.) బ్రహ్మశ్రీ కుప్పా సుబ్రహ్మణ్య శాస్త్రి గారు

ప్రచురణ : శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు, హైదరాబాదు.

గ్రంథావిష్కరణ : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

వందన సమర్పణ : శ్రీ కుప్పా జగన్నాథ శర్మ గారు, కంచి కామకోటి పీఠ ప్రతినిధి

రా 08:30 : గురువందనము - ప్రసాద వితరణ

## ఆశ్వయుజ బహుళ తదియ గురువారం 09-10-2025

ఉ 07:00 ల 08:00 : గోపూజ (ఎస్.జయశంకర్ దంపతులు, శ్రీ జే.వి.రావు గారు దంపతులచే)
ప 08:00 ల 05:00 : సామవేదహవనం
ప 08:30 ల 09:00 : గురుపూజ, గురువందనం, వేదపరీక్షల ప్రారంభము
ప 09:00 ల 12:00 : విద్యారణ్య వేదభాష్య సభా ప్రారంభము - వేదభాష్య సదస్సు
దివ్య సన్నిధానం : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ శ్రీ విద్యా శంకర భారతీ స్వామి వారు, పుష్పగిరి పీఠాధిపతులు
గౌరవ అతిథి : శ్రీ కృష్ణన్ రాజా మణి గారు, మేనేజింగ్ ట్రస్టీ - స్కందగిరి దేవాలయం.
ప 09:00 ల 05:00 : వేద విద్యార్థులకు వేదపరీక్షలు, వేద పారాయణలు
మ 12:00 ల 02:00 : భోజన విరామము
మ 02:00 ల 05:00 : వేద పరీక్షలు, వేద పారాయణలు
మ 02:30 ల 03:30 : విద్యారణ్య వేదభాష్య సదస్సు, భాగ్యనగర వాసులైన ఆహితాగ్నుల శ్రౌత సదస్సు
మ 03:30 ల 04:30 : విద్యారణ్య వేదభాష్య పండితులకు, ఆహితాగ్నులకు గౌరవ సత్కారములు
విశిష్ట అతిథులు : డా॥ బ్రహ్మ శ్రీ చాగంటి వంశీ కృష్ణ ఘనపాఠి గారు, దత్తపీఠం, మైసూరు
డా॥ శ్రీ ఎమ్.వి.ఆర్.శర్మ గారు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు
గౌరవ అతిథులు : శ్రీ ఎమ్.వి.ఆర్.శాస్త్రి గారు, ఆంధ్రభూమి మాజీ ప్రధాన సంపాదకులు
శ్రీ పి.వి.ఆర్. శర్మ గారు, ప్రముఖ న్యాయవాది
సా 04:00 ల 05:00 : శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణలు - విష్ణు సహస్ర నామ బృందము వారిచే
సా 05:00 ల 06:00 : ఋగ్వేద విద్వాంసులచే వేదస్వస్తి
సా 06:00 ల 07:00 : శుక్ల యజుర్వేద విద్వాంసులచే వేదస్వస్తి
రా 07:00 ల 08:30 : **సార్వజనిక సభ** (పండితుల ప్రవచనములు, అతిథుల సందేశములు)
అనుగ్రహభాషణము : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

**ముఖ్య అతిథి : మాననీయ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు, *Governer of Telangana***

సభాధ్యక్షులు : శ్రీ L.V. సుబ్రహ్మణ్యం గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.
సభా నిర్వహణ : శ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ గారు, శ్రీ మహావిద్యాపీఠ వ్యవస్థాపకులు
విశిష్ట అతిథులు : శ్రీ N.V. శ్రవణ్ కుమార్ గారు, న్యాయమూర్తి, హైకోర్టు
: డా॥ శ్రీమాన్ కే.వి.రమణాచారి గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.
శ్రీ చింతపల్లి రాజశేఖర్ గారు, విశ్రాంత రాజదూత, భారతప్రభుత్వం
గౌరవ అతిథులు : "భగవత్కథా కళా ప్రపూర్ణ" బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ గారు
"పురాణ వాచస్పతి" "అభినవశుక" బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారు
ఆవిష్కార గ్రంథము : రజతోత్సవ విశేష సంచిక (సావనీర్)
ఆవిష్కర్త : మాననీయ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు, తెలంగాణా గవర్నర్ గారు
ఆవిష్కార గ్రంథము : హిందూ సనాతన ధర్మ సార సంగ్రహం
సంస్కృత రచయిత : డా॥ శ్రీ వేదాంతం ఆంజనేయ కుమార స్వామి గారు
ఆంధ్రానువాదకులు : డా॥ శ్రీ కుప్పా వేంకట జనార్దన శర్మ సలక్షణ ఘనపాఠి గారు
వందన సమర్పణ : ప్రొఫెసర్ శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు, వేద సేవకులు
రా. 08:30 : వేదాశీర్వచనము - ప్రసాద వితరణ

## ఆశ్వయుజ బహుళ చవితి శుక్రవారం 10-10-2025

| | |
|---|---|
| ఉ 07:00 ల 08:00 | గోపూజ, గురుపూజ, గురువందనం (శ్రీ కుప్పా వేంకట జగన్నాథ శర్మ గారు దంపతులు, శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు దంపతులచే) |
| ప 08:00 ల 05:00 | సామవేదహవనం |
| ప 08:30 ల 05:00 | వేద విద్యార్థులకు వేదపరీక్షలు, వేద పారాయణలు |
| ప 09:00 ల 12:00 | శాస్త్ర సభా ప్రారంభము |
| దివ్య సన్నిధానం | శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు |
| మ 12:00 ల 02:00 | భోజన విరామము |
| మ 02:30 ల 03:30 | శాస్త్ర సభా సదస్సు |
| మ.03:00 ల 04:00 | విద్యార్థులకు - భారతీయ విద్యా వినోద ప్రశ్నోత్తరీ (క్విజ్ ప్రోగ్రాం) |
| నిర్వహణ | శ్రీ బుల్జా సీతారామ సోమయాజులు గారు |
| మ 03:30 ల 04:30 | శాస్త్ర పండితులకు గౌరవ సత్కారములు |
| విశిష్ట అతిథులు | డా॥ శ్రీ కరణం అరవింద రావు గారు, విశ్రాంత ఐ.పి.ఎస్.<br>శ్రీమతి సురభి వాణీ దేవి గారు, ఎమ్.ఎల్.సి. |
| ఆత్మీయ అతిథులు | డా॥ శ్రీ ఎస్. వేణుగోపాల్ గారు, కార్యదర్శి, అఖిల భారత కరివెన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రము<br>శ్రీ కల్వకొలను శ్రీరామచంద్ర మూర్తి గారు, అధ్యక్షులు, కే.సి.దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్<br>శ్రీ ముత్య సోమరాజు గారు, తెలంగాణా దేవదాయ ధర్మదాయ శాఖ |
| సా 04:00 ల 05:00 | శ్రీ లలితా సహస్ర నామ పారాయణలు - లలితా సహస్ర నామ బృందము వారిచే. |
| సా 05:00 ల 06:00 | సామవేద విద్వాంసులచే వేదస్వస్తి |
| సా 06:00 ల 07:00 | అథర్వణ వేద విద్వాంసులచే వేదస్వస్తి |
| రా 07:00 ల 08:30 | **సార్వజనిక సభ** (పండితుల ప్రవచనములు, అతిథుల సందేశములు) |
| అనుగ్రహభాషణము | శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు |
| సభా నిర్వహణ | శ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ గారు, శ్రీ మహావిద్యాపీఠ వ్యవస్థాపకులు |
| సభాధ్యక్షులు | శ్రీ జే.వి.రావు గారు, ప్రసిద్ధ హైకోర్టు న్యాయవాది |
| ముఖ్య అతిథి | గౌ॥ శ్రీమతి కొండా సురేఖ గారు, రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు |
| విశిష్ట అతిథులు | శ్రీ సి.రామచంద్ర రావు గారు, బి.జే.పి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు<br>శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు, మాజీ శాసనసభ్యులు<br>శ్రీ వి. సతీశ్ గారు, మాజీ శాసనసభ్యులు, హుస్నాబాద్ |
| గౌరవ అతిథులు | శ్రీ శ్రీ ఎమ్.జి.గోపాల్ గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్. విజిలెన్స్ కమీషనర్, తెలంగాణ<br>శ్రీ వి.యస్.ఆర్. మూర్తి గారు ఆధ్యాత్మిక శాస్త్రవేత్త |
| ఆత్మీయ అతిథులు | శ్రీ చిల్లప్పగారి లక్ష్మీరాజం గారు, ప్రముఖ పారిశ్రామికవేత్త<br>శ్రీమతి చిల్లప్పగారి విజయరాజం గారు, మాజీ ధర్మకర్త, వేములవాడ<br>శ్రీ హర్కర శ్రీనివాస రావు గారు, ప్రసిద్ధ హైకోర్టు న్యాయవాది |
| ప్రవచనము | "పౌరాణిక ప్రవర" "ప్రవచన నిధి" బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష కుమార శాస్త్రి గారు |
| వందన సమర్పణ | డా॥ శ్రీ చింతలపాటి శూలపాణి గారు, ప్రముఖ పౌరాణిక కళాకారులు |
| రా. 08:30 | వేదాశీర్వచనము - ప్రసాద వితరణ |

## ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం 11-10-2025

ఉ 07:00 ల 08:00 : గోపూజ, గురుపూజ, గురువందనం (శ్రీ పాకాల లక్ష్మీ నరసింహం గారు దంపతులు,
శ్రీ గుంటూరి నాగరాజు గారు దంపతులచే)

ప 08:00 ల 05:00 : సామవేదహవనం

ప 08:30 ల 12:00 : వేద విద్యార్థులకు వేదపరీక్షలు, వేద పారాయణలు

ప 08:00 ల 01:00 : సంపూర్ణ సుందరకాండ పారాయణ,
శ్రీరామ సేవా సమితి, భాగ్యనగర బృందము వారి సహకారముతో

దివ్య సన్నిధానం : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

మ 12:00 ల 02:00 : భోజన విరామము

మ 02:00 ల 05:00 : వేద పరీక్షలు, వేద పారాయణలు

మ.02:00 ల 03:00 : విద్యార్థులకు - భారతీయ విద్యా వినోద ప్రశ్నోత్తరీ (క్విజ్ ప్రోగ్రాం)

నిర్వహణ : శ్రీ బుఱ్ఱా సీతారామ సోమయాజులు గారు

మ 02:30 ల 04:00 : భాగ్యనగర వాసులైన కృష్ణ యజుర్వేద వేదపండితులచే వేద పారాయణ

మ 04:00 ల 05:00 : భాగ్యనగర వాసులైన కృష్ణ యజుర్వేద పండితులకు గౌరవ సత్కారములు

గౌరవ అతిథులు : శ్రీ ఐ.వై.ఆర్. కృష్ణా రావు గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.
శ్రీ అనురాగ శర్మ గారు, విశ్రాంత ఐ.పి.ఎస్.
శ్రీ గంపా నాగేంద్ర గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త

సా 06:00 ల 07:00 : కృష్ణ యజుర్వేదీయ మైత్రాయణీయ శాఖ విద్వాంసులచే వేదస్వస్తి

రా 07:00 ల 08:30 : **సార్వజనిక సభ** (పండితుల ప్రవచనములు, అతిథుల సందేశములు)

అనుగ్రహభాషణములు : శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి వారు, శ్రీ పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారు, శ్రీ పీఠాధిపతులు

సభాధ్యక్షులు : శ్రీ కృష్ణన్ రాజా మణి గారు, మేనేజింగ్ ట్రస్టీ - స్కందగిరి దేవాలయం.

సభా నిర్వహణ : శ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ గారు, శ్రీ మహావిద్యాపీఠ వ్యవస్థాపకులు

ప్రవచనము : "అద్వైతసిద్ధి రత్నాకర" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు

ముఖ్య అతిథులు : గౌ॥ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర బాబు గారు, రాష్ట్ర ఐ.టి. శాఖామాత్యులు
శ్రీ బులుసు శివ శంకర్ గారు, విశ్రాంత న్యాయమూర్తి

విశిష్ట అతిథులు : శ్రీమతి శైలజా రామయ్యర్ గారు, ఐ.ఏ.ఎస్.
శ్రీ కే.ఐ.వరప్రసాద్ రెడ్డి గారు, చైర్మన్ - శాంతా బయోటెక్నిక్స్
డా॥ శ్రీ వెంపటి కుటుంబ శాస్త్రి గారు,
(కులపతి - శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహావిద్యాలయం, కాంచీపురం)

గౌరవ అతిథులు : "మహామహోపాధ్యాయ" బ్రహ్మశ్రీ నల్లగొండ పురుషోత్తమ శర్మ గారు
శ్రీ హర్కర వేణుగోపాల్ గారు, తెలంగాణా ప్రభుత్వ సలహాదారులు
శ్రీ పల్లంపాటి వీరయ్య గారు, చైర్మన్ - కాకతీయ సిమెంట్స్
శ్రీ K.V.L.N. హరి గారు, అధ్యక్షులు, సీతారామసేవాసదన్, మంథని

వందన సమర్పణ : శ్రీ దోర్బల హరిహరనాథ శర్మ గారు, విశ్రా ఐ.ఐ.టి. ఎడ్యుకేషనల్ అకాడమి

రా. 08:30 : వేదాశీర్వచనము - ప్రసాద వితరణ

## ఆశ్వయుజ బహుళ షష్ఠి ఆదివారం 12-10-2025

| | | |
|---|---|---|
| ఉ 07:00 ల 07:30 | : | గోపూజ, గురుపూజ, గురువందనం<br>(శ్రీ పరిమి ఆత్రేయ గారు దంపతులు, శ్రీ ఓగిరాల రమేశ్ గారు దంపతులచే) |
| ప 08:00 ల 09:00 | : | శోభాయాత్ర (వేదపండితులు, వేదవిద్యార్థులు, పురోహితులు, అర్చకులు, పురప్రముఖులచే) |
| ప 09:00 ల 11:00 | : | వేదాధ్యాపక సభ (పండితులచే ప్రత్యేక వేద స్వస్తి) |
| ప 11:00 ల 11:30 | : | సామవేద హవన పూర్ణాహుతి |
| దివ్య సన్నిధానం | : | శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ శ్రీ చరణులు<br>శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు |
| మ 11:30 ల 01:30 | : | భోజన ప్రసాద విరామము |
| మ 01:30 ల 02:15 | : | వేద విద్యార్థులచే వేదస్వస్తి |
| మ 02:15 ల 03:00 | : | వేద పండితులచే వేద స్వస్తి |
| సా 03:00 ల 06:00 | : | **సార్వజనిక సభ - సత్కార కార్యక్రమము**<br>**ఉత్తీర్ణ విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు, వేద శాస్త్ర పండిత సత్కారములు** |
| అనుగ్రహభాషణములు | : | శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ శ్రీ చరణులు<br>శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు, ధర్మపురి శ్రీ పీఠాధిపతులు<br>శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు, శ్రీ గురు మదనానంద సరస్వతీ పీఠాధిపతులు |
| సభాధ్యక్షులు | : | శ్రీ L.V. సుబ్రహ్మణ్యం గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్. |
| సభా నిర్వహణ | : | శ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ గారు, శ్రీ మహావిద్యాపీఠ వ్యవస్థాపకులు |
| ముఖ్య అతిథి | : | గౌ॥ శ్రీ జి.కిషన్ రెడ్డి గారు, కేంద్ర గనులశాఖామాత్యులు |
| విశిష్ట అతిథులు | : | శ్రీ ప్రభుదత్త మహారాజ్ గారు, శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం<br>డా॥ శ్రీ కే.వి.రమణాచారి గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.<br>శ్రీ చల్లా విశ్వనాథ శాస్త్రి గారు, శ్రీకార్యం, శ్రీ కంచి కామకోటి పీఠం |
| గౌరవ అతిథులు | : | శ్రీ జే.వి.రావు గారు, ప్రసిద్ధ హైకోర్టు న్యాయవాది<br>శ్రీ అరవింద్ సుబ్రహ్మణ్యన్ గారు, ప్రాంతీయ ధర్మాధికారి, కామకోటి పీఠం<br>శ్రీమతి అల్లంరాజు శ్రీ దేవసేన గారు, ఐ.ఏ.ఎస్. |
| ప్రవచనము | : | "మహామహోపాధ్యాయ" బ్రహ్మశ్రీ దోర్బల ప్రభాకర శర్మ గారు |
| కార్యదర్శి నివేదిక | : | శ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారు, కార్యదర్శి, S.J.S.S.S.Trust |
| వందన సమర్పణ | : | ప్రొఫెసర్ శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు, వేద సేవకులు |

### పురస్కారములు

బ్రహ్మశ్రీ యేడిది సుబ్రహ్మణ్య సూర్యనారాయణ మూర్తి స్మారక ఉత్తమ అధ్యాపక పురస్కారము

బ్రహ్మశ్రీ కుప్పా సుబ్రహ్మణ్య శాస్త్రి స్మారక ఉత్తమ అధ్యాపక పురస్కారము

"సాంగ స్వాధ్యాయ భాస్కర" బ్రహ్మశ్రీ కుప్పా లక్ష్మావధాని స్మారక అత్యుత్తమ విద్యార్థి పురస్కారము

బ్రహ్మశ్రీ ఈవని రామకృష్ణ ఘనపాఠి స్మారక ఉత్తమ విద్యార్థి పురస్కారము


బ్రహ్మశ్రీ కుప్పా ప్రసన్నాంజనేయ శాస్త్రి స్మారక ఉత్తమ విద్యార్థి పురస్కారము

బ్రహ్మశ్రీ శ్రీపాద వేంకటేశ్వర్లు స్మారక ఉత్తమ విద్యార్థి పురస్కారము

ఈ పురస్కారములు వారి వారి కుటుంబ సభ్యులచే బహూకరించబడును.

వేద సన్మాన సభ ఫౌండేషన్, హైదరాబాద్ వారిచే 2011 నుండి జయపత్రికలను సాధించిన విద్యార్థులకు చేయు ప్రత్యేక బహుమానం ఈ యేడు కూడా బహూకరించబడును.

శ్రీ వెల్లంకి కుటుంబం USA వారి ఆర్థిక సౌజన్యములతో



# ఈ ట్రస్టు ప్రతిసంవత్సరము నిర్వహించు కార్యక్రమములు

01. 2001 సం॥ నుండి శ్రీ తెలంగాణా వేదవిద్వన్మహాసభలు - చతుర్వేద పరీక్షలు (ప్రారంభములో 6 గురు, నేటికి సుమారు 550 మంది విద్యార్థులు)

02. 2003 సం॥ నుండి అక్షయ్యతృతీయ నాడు శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి వారి ఆరాధనోత్సవములు

03. 2007 సం॥ నుండి శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి స్మారక పురస్కార ప్రదానములు

04. 2008 సం॥ నుండి హైదరాబాదులో శ్రీ వేదవ్యాస పాఠశాల నిర్వహణ (సుమారు 60 మంది విద్యార్థులతో)

05. 2009 సం॥ నుండి శాస్త్రీయ దృక్సిద్ధాంత పంచాంగ వితరణ

06. 2010 సం॥ నుండి రాయలసీమ వేదవిద్వన్మహాసభలు - చతుర్వేద పరీక్షలు (ప్రారంభములో 8 మంది, నేటికి సుమారు 175 మంది విద్యార్థులు)

07. 2010 సం॥ నుండి ఒక్కొక్క వేదశాఖతో సంపూర్ణ వేదహవనము

08. 2013 సం॥ నుండి వేసవిలో సంధ్యావందన శిక్షణా శిబిరము (సుమారు 75 మంది విద్యార్థులతో)

09. 2015 సం॥ నుండి ఆపస్తంబీయ స్మార్త విద్వత్సభలు - స్మార్త పరీక్షలు (సుమారు 150 మంది విద్యార్థులతో)

10. 2024 సం॥ నుండి శాస్త్ర పాఠశాల (6 గురు విద్యార్థులతో)

11. 2025 సం॥ నుండి అనుష్ఠాన కేంద్ర నిర్వహణ (సాధనా తపస్వుల కొరకు)

12. ఈ సంస్థ ఇంకొక ప్రత్యేకత ఏమనగా :- (1) వేదవిద్యావ్యాప్తికై ఒక్కొక్క ప్రాంతములో సభలను నిర్వహించి, ఆ ప్రాంతములో వైదిక వికాసమును వ్యాప్తి చేయుట. (2) ప్రతి సంవత్సరము విద్యార్థులకు 4 వేదములలోని 8 ఉపస్థిత శాఖలలో పరీక్షలను నిర్వహించుట. (3) ప్రతి సంవత్సరము సమర్థులగు ఉత్తమ విద్వాంసులను పరీక్షాధికారులుగా నియమించుకుని, విద్యార్థుల ప్రతిభ ప్రతిబింబించు విధముగా పరీక్షలను నిర్వహించుట. (4) ప్రతి సంవత్సరం వేద విద్యార్థులకు, వారు అధ్యయనము చేసిన భాగములలో ఖండపరీక్షలు (సమిష్టరు విధానములో) నిర్వహించుట. (5) హాజరైన విద్యార్థులకు వారి ఉత్తీర్ణతా స్థాయికి తగినట్లుగా పారితోషికము మరియు వస్త్రాదులతో సత్కరించుట. (6) ఉత్తీర్ణులైన విద్యార్థులకు జయపత్రికలను ప్రదానము చేయుట. (7) ఉత్తమ విద్యార్థులను విశేష పారితోషికముతో సత్కరించుట. (8) విద్యార్థులకు అధ్యాపనము చేసిన గురువులను కూడా పారితోషికము మరియు వస్త్రాదులతో సత్కరించుట. (9) ఉత్తమ విద్యార్థులను తయారు చేసిన గురువులను కూడా విశేష పారితోషికముతో సత్కరించుట. (10) పరీక్షాధికారులను పారితోషికము మరియు వస్త్రాదులతో సత్కరించుట. (11) సభలలో పాల్గొన్న వేదపండితులను పారితోషికము మరియు వస్త్రాదులతో సత్కరించుట. (12) పరీక్షాధికారులకు, పండితులకు, గురువులకు, విద్యార్థులకు కూడా రాకపోకల ఖర్చులను ఇచ్చుట. (13) ఆదాయపు పన్ను మినహాయింపునకు కావలసిన 80 G ని ఈ సంస్థ పొంది ఉన్నది. (14) సెంట్రల్ గవర్నమెంట్ వారి దర్పణ్ సర్టిఫికెట్ ని కూడా ఈ సంస్థ పొంది ఉన్నది. (15) ఈ పై కార్యక్రమములు అత్యంత పారదర్శకతతో నిర్వహిస్తున్నందువల్ల ట్రస్టు ISO 9001:2015 సర్టిఫికెట్‌ను కూడా పొందగలిగినది. (16) ఈ రకంగా ఈ ప్రాంతములలో సాంప్రదాయిక వేదాధ్యయనాభివృద్ధికి అవిరళ కృషి చేయుచున్న ఏకైక సంస్థ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్టు మాత్రమే.

## 09-10-2025 నాడు కీ.శే. బ్రహ్మ శ్రీ చావలి సుబ్రహ్మణ్య శాస్త్రి దంపతుల స్మృతిలో జరుగు విద్యారణ్య సభలో పాల్గొను విద్వాంసులు

శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠి గారు, శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి గారు, శ్రీ చిఱ్ఱావూరి శివరామ కృష్ణ శర్మ గారు, శ్రీ సత్య వాగీశ ఘనపాఠి గారు, శ్రీ దెందుకూరి నారాయణ శాస్త్రి సోమయాజి గారు, శ్రీ ప్రవా రామకృష్ణ సోమయాజి శర్మ గారు, శ్రీ దెందుకూరి శ్రీరామచంద్ర ఘనపాఠి సోమయాజి గారు, శ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని గారు, శ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాఠి గారు, శ్రీ విష్ణుభట్ల లక్ష్మీనారాయణ ఘనపాఠి గారు, శ్రీ చిల్లా బాల సుబ్రహ్మణ్య సోమయాజి ఘనపాఠి గారు, శ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్ర ఘనపాఠి గారు, శ్రీ చాగంటి వంశీకృష్ణ ఘనపాఠి గారు, శ్రీ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వర ఘనపాఠి గారు, శ్రీ వి. శ్రీరాం ఘనపాఠి గారు, శ్రీ గుళ్ళపల్లి దత్తాత్రేయ ఘనపాఠి గారు, శ్రీ ఉపాధ్యాయుల కాశీపతి సోమయాజి ఘనపాఠి గారు, శ్రీ గుళ్ళపల్లి శ్రీహర్ష ఘనపాఠి గారు, శ్రీ హరి సీతారామ మూర్తి ఘనపాఠి గారు, శ్రీ మూర్తి సత్యనారాయణ అవధాని గారు, శ్రీ కుప్పా వేంకట జనార్దన సలక్షణ ఘనపాఠి గారు.

## 10-10-2025 నాడు కీ.శే. బ్రహ్మ శ్రీ చావలి శ్రీకృష్ణ దంపతుల స్మృతిలో జరుగు శాస్త్ర సభలో పాల్గొను విద్వాంసులు

శ్రీ మణి ద్రావిడ శాస్త్రి గారు, శ్రీ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారు, శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠి గారు, శ్రీ దేవదత్త పాటిల్ గారు, శ్రీ శ్రిష్టి లక్ష్మీ ప్రసన్నాంజనేయ శాస్త్రి గారు, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం గారు, శ్రీ కొంపెల్ల సత్యనారాయణ శర్మ గారు, శ్రీ కే.ఇ.దేవనాథన్ గారు, శ్రీ గబ్బిట ఆంజనేయ శాస్త్రి గారు, శ్రీ ఓరుగంటి గురుప్రసాద శర్మ గారు, శ్రీ ఓరుగంటి రామలాల శర్మ గారు, శ్రీ దెందుకూరి నారాయణ శాస్త్రి సోమయాజి గారు, శ్రీ దెందుకూరి శ్రీరామచంద్ర ఘనపాఠి సోమయాజి గారు, శ్రీ కుప్పా విశ్వనాథ శర్మ గారు, శ్రీ కుప్పా శ్రీ గురు బిల్వేశ శర్మ గారు, శ్రీ రేమెళ్ళ రామకృష్ణ శాస్త్రి గారు, శ్రీ చిల్లా బాల సుబ్రహ్మణ్య సోమయాజి గారు, శ్రీ కందుకూరి సత్య సూర్యనారాయణ మూర్తి గారు, శ్రీ అంబడిపూడి రాధేశ్యాం శాస్త్రి గారు, శ్రీ కుప్పా నరసింహం గారు, శ్రీ ఓరుగంటి కల్యాణ శర్మ గారు, శ్రీ జమ్మలమడక శ్రీనివాస శాస్త్రి గారు, శ్రీ జమ్మలమడక సూర్యనారాయణ శాస్త్రి గారు, శ్రీ ఆర్.గోపాల్ ఘనపాఠి గారు, శ్రీ నల్లగొండ పురుషోత్తమ శర్మ గారు, శ్రీ శాస్త్రుల వేంకటేశ్వర శర్మ గారు, శ్రీ నోరి వేంకట కేదారేశ్వర ఘనపాఠి గారు, శ్రీ పందిళ్ళపల్లి దీపక్ శర్మ గారు, శ్రీ జయతీర్థాచార్ గారు, శ్రీ పల్లదుగుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, శ్రీ ముష్టి పవన కుమార శర్మ గారు.

# రజతోత్సవ ఆహ్వాన సంఘ సభ్యులు

శ్రీ కామరాజు నరేంద్ర కుమార్ గారు, ఎమ్.డి. - ప్రణీత్ బిల్డర్స్
శ్రీ వి. సతీశ్ గారు, మాజీ శాసనసభ్యులు, హుస్నాబాద్
శ్రీ విజయ కుమార్ గారు, ఎమ్.డి. – సాకేత్ బిల్డర్స్
శ్రీ పల్లంపాటి వీరయ్య గారు, చైర్మన్ – కాకతీయ సిమెంట్స్
శ్రీ మంచాల రవీంద్ర గారు, మంచాల ఆటో సర్వీస్
శ్రీ మంచాల శ్రీనివాస్ గారు, ఎమ్.డి. – నీచే ఇన్‌ఫ్రా
శ్రీ మానేపల్లి మురళీకృష్ణ గారు, చైర్మన్ - స్వర్ణగిరి దేవాలయం
శ్రీ కలిదిండి సూర్యనారాయణ రాజు గారు, ప్రముఖపారిశ్రామికవేత్త
శ్రీ క్రైపా వాసుదేవ రావు గారు, ప్రముఖ పారిశ్రామికవేత్త
శ్రీ తిగుళ్ళ కృష్ణమూర్తి గారు, ప్రసిద్ధ జర్నలిస్టు
శ్రీ జి. వల్లీశ్వర రావు గారు, ప్రసిద్ధ జర్నలిస్టు
శ్రీ పి.వి.మనోహర రావు గారు, సర్వార్థ సంక్షేమ సమితి
డా॥ శ్రీ తిప్పరాజు వేంకట నగేష్ గారు, ఎమ్.డి. - రెనోవా హాస్పిటల్స్
శ్రీ ఆర్.వి.ఎస్.ఎస్.అవధాని గారు, వేదభారతి
“ఆరోగ్య గురు” శ్రీ సి.కైలాష్ గారు, తిరుపతి
శ్రీ శిష్లా జయశంకర్ గారు, ప్రసిద్ధ న్యూమరాలజిస్ట్
శ్రీ టి. మధుసూదన రావు గారు, విశ్రాంత డైరెక్టరు-ఎన్.బి.హెచ్.
శ్రీ బుఱ్ఱా ప్రకాశ్ భరద్వాజ గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ పరిమి ఆత్రేయ గారు, శ్రీ మహాస్వామి సేవా ట్రస్ట్
శ్రీ ఓగిరాల రమేశ్ గారు, ప్రసిద్ధ న్యాయవాది
శ్రీ దుద్దిళ్ళ గణపతి గారు, సీతారామ సేవాసదన్, మంథని
శ్రీ సర్వాభట్ల సోమశేఖర్ గారు, శ్రీ గాయత్రీ సేవా సమితి, ఖమ్మం
శ్రీ హరి శ్రీనివాస్ గారు, శ్రీ గాయత్రీ సేవా సమితి, ఖమ్మం
డా॥ శ్రీ చింతలపాటి శూలపాణి గారు, ప్రముఖ పౌరాణిక కళాకారులు
డా॥ శ్రీ పూర్ణచంద్ర మూర్తి గారు, ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు
శ్రీ జోస్యుల గోపాల శర్మ గారు, వనపర్తి
శ్రీ మంగిపూడి సుబ్బారావు గారు
శ్రీ దోర్బల హరిహరనాథ శర్మ గారు, వేద సేవకులు
శ్రీ చంద్రశేఖర గుప్తా గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ కుప్పా కార్తికేయ శర్మ గారు, వేద సేవకులు
శ్రీ యడవల్లి విశ్వనాథ్ గారు, వేద సేవకులు
శ్రీ ఈవని శేఖర్ గారు, వేద సేవకులు
శ్రీ కొమ్ము దక్షిణామూర్తి గారు, BSPD వ్యవస్థాపకులు
శ్రీ వారణాశి సూర్యనారాయణ గారు,
సప్తపర్ణి ఫౌండేషన్, భాగ్యనగరం.

శ్రీ వేదమాతృ సేవా సమితి, హైదరాబాద్

శ్రీ తూములూరి బాలాజీ గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ ఎమ్.ఎస్.మూర్తి గారు, ప్రముఖ ధార్మికవేత్త
శ్రీ భాస్కరాయణి నరసింహ మూర్తి గారు, యాదగిరిగుట్ట
శ్రీ గుడి సోమనాథ శర్మ సిద్ధాంతి గారు
శ్రీ గుడి నాగేశ్వర శర్మ సిద్ధాంతి గారు
శ్రీ ప్రతాప రామకృష్ణ గారు, సిరిసిల్లా జిల్లా BJP అధ్యక్షులు
శ్రీ ద్రైతా మల్లికార్జున అవధాని గారు, కీసరగుట్ట
శ్రీ కొల్లూరు భీమాచార్యులు గారు, పాలమూరు
శ్రీ పురాణం రాము గారు, వేములవాడ
శ్రీ మాగంటి భాస్కర మూర్తి గారు, ఎమ్.డి.- మిత్రా ఏజన్సీస్
డా॥ శ్రీ పన్నాల కృష్ణ సుబ్రహ్మణ్యం గారు, యశోదా హాస్పిటల్స్
శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు గారు, భద్రాచలం
శ్రీ దుద్దిళ్ళ గణపతి గారు, కార్యదర్శి, సీతారామ సేవాసదన్
డా॥ శ్రీ రంగి సత్యనారాయణ శర్మ గారు, సంస్కృత పండితులు
శ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి గారు
శ్రీ సంగనభట్ల దినేష్ గారు, ధర్మపురి
శ్రీ బదరీనాథ శర్మ గారు, ధర్మపురి
శ్రీ భద్రకాళి శేషుగారు, చైర్మన్, భద్రకాళీ దేవస్థానం
శ్రీ డి. భాస్కరమూర్తి గారు, అధ్యక్షులు, ఉత్తరాంధ్ర వేదవిద్యా ట్రస్ట్
శ్రీ డా. ఎ.యజ్ఞరాములు గారు, సంస్కృత పండితులు
శ్రీ బసవరాజు శ్రీనివాస్ గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ సుబ్రహ్మణ్య సమాజం, న్యూ నల్లకుంట.
ఐ మాతా దేవాలయ కమిటీ, పద్మారావునగర్
శ్రీ గుండు రామనాథ శాస్త్రులు గారు (బెల్దోణ స్వామి)
శ్రీ గుండు వేణు స్వామి గారు (బెల్దోణ స్వామి)
శ్రీ కే. పాపయ్య శాస్త్రి గారు, శ్రీ ఖాద్రి క్షేత్రం
శ్రీ మ్యాడం సుధాకర గుప్త గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ చింతా రాజా గారు, ప్రసిద్ధ వ్యాపారవేత్త
శ్రీ తూములూరి సుందర కుమార్ గారు, చిత్తూరు
శ్రీ టి.డి.కమలనాథ శర్మ గారు, ఆదోని
శ్రీ కల్లూరి కాశీ విశ్వనాథ శర్మ గారు, శ్రీశైలం
శ్రీ హనుమంతవఝల మారుతి శర్మ గారు, శ్రీకాళహస్తి
శ్రీ కే. సంతోష్ కుమార్ అరోర గారు, వేద సేవకులు
శ్రీ కే. చిదంబర రావు గారు, సహ కార్యదర్శి,
కరివెన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

శతమానం భవతి (వాట్సాప్ గ్రూప్), హైదరాబాద్

# శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్

## రజతోత్సవ ఆహ్వాన సంఘ కార్యవర్గం

### గౌరవ సలహా మండలి

శ్రీ చుక్కా రామయ్య గారు, ప్రముఖ విద్యావేత్త

శ్రీ గట్టు నారాయణ గురూజి గారు, ప్రబోధర

శ్రీమాన్ డా॥కే.వి.రమణాచారి గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.,

శ్రీ చల్లా విశ్వనాథ శాస్త్రి గారు, శ్రీ కార్యం, శ్రీ కంచి పీఠం

" జ్ఞాన కులపతి " శ్రీ కుప్పా వేంకట కృష్ణమూర్తి గారు

శ్రీ ప్రభుదత్త మహరాజ్ గారు, జియాగూడ

### ఛైర్మన్

శ్రీ తూములూరి శాయినాథ శర్మ గారు, ఛైర్మన్, S.J.S.S.S.TRUST

### ఆహ్వాన సంఘ అధ్యక్షులు

శ్రీ L.V. సుబ్రహ్మణ్యం గారు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.

### ఉపాధ్యక్షులు

శ్రీ కృష్ణన్ రాజామణి గారు, మేనేజింగ్ ట్రస్టీ, స్కందగిరి

శ్రీ కే.ఐ. వరప్రసాద్ రెడ్డి గారు, ఛైర్మన్ - శాంతా బయోటెక్నిక్స్

శ్రీ జే.వి.రావు గారు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది

శ్రీ హర్కార్ శ్రీనివాస రావు గారు, ప్రసిద్ధ హైకోర్టు న్యాయవాది

శ్రీ కుప్పా వాసుదేవ శర్మ గారు,
ప్రధాన సంచాలకులు-ఐ.ఫోకస్ మిషన్

### ప్రధాన కార్యదర్శులు

శ్రీ చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ గారు, శ్రీ మహావిద్యాపీఠ వ్యవస్థాపకులు

శ్రీ పసుమర్తి బ్రహ్మానంద శర్మ గారు, S.J.S.S.S.TRUST

### సహాయ కార్యదర్శులు

శ్రీ చావలి శాయి గారు, కంచి కామకోటి పీఠ ప్రతినిధి

శ్రీ చింతా నారాయణ శర్మ గారు, వేదపోషకులు

శ్రీ కుప్పా జగన్నాథ శర్మ గారు, కంచి కామకోటి పీఠ ప్రతినిధి

ప్రొఫెసర్ శ్రీ కందుకూరి వేంకట సుబ్రహ్మణ్యం గారు, వేద సేవకులు

శ్రీ మరుమాముల వేంకట రమణ శర్మ గారు, దర్శనమ్ పత్రిక

శ్రీ పాకాల లక్ష్మీ నరసింహం గారు, సి.ఏ.

శ్రీ గుంటూరి నాగరాజు గారు, ఎస్.బి.ఐ.

| | |
|---|---|
| వదాన్య చక్రవర్తి వరేణ్యులు | 10,00,000 |
| వదాన్య చక్రవర్తులు | 5,00,000 |
| మహారాజ పోషకులు | 3,00,000 |
| రాజ పోషకులు | 1,00,000 |
| పోషక శ్రేష్ఠులు | 50,000 |
| విశిష్ట పోషకులు | 25,000 |
| వదాన్య మాన్యులు | 10,000 |
| వదాన్యులు | 5,000 |
| ధార్మిక సహకారులు | 1,116 |
| వేద సహకారత్వము | యథాశక్తి |

### విరాళములకు

విరాళములను పంపు దాతలు పై చిరునామాకు
చెక్కు/ డ్రాఫ్ట్ ద్వారా గాని S. J. S. S. S. TRUST పేరున పంపి, వాటి వివరములను
sjssstrust@gmail.com కు తెలియజేసి, రశీదును పొంద గలరు.
నగదు రూపములో విరాళములను ఇచ్చువారు రశీదును తప్పక తీసుకొన
వలసినదిగా ప్రార్థన. అలాగే, ఈ సంస్థ ఆదాయపు పన్నునందు
సెక్షన్ 80జి క్రింద ఉన్నందున, విరాళములను ఇచ్చిన దాతలు ఆదాయపు పన్ను
మినహాయింపును వినియోగించుకోవచ్చును.

**మా బ్యాంకు వివరములు: S.J.S.S.S.TRUST,**
**SB A/c No. 52340100002126,**
**Bank Of Baroda, Uppal Branch,**
**IFSC Code: BARBOUPPALX**
**(Pls read it as BARB ZERO UPPALX)**

మరిన్ని వివరములకు:- 9849658030, 9849983957, 8008391458, 9492925133, 9908884411.

Scan to Pay